RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో
తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను
జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.
9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 87 సోమవారం 10 - 11 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## నేను చెప్పేది రాసి పెట్టుకోండి
# 2034 వరకు మాదే అధికారం

- హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణాలో జరిగిన మీట్ ది ప్రెస్‌లో రేవంత్ రెడ్డి
- సీఎం రేవంత్‌రెడ్డి మీట్ ది ప్రెస్
- 2034 వరకు తమదే అధికారం అని ధీమా
- బీఆర్ఎస్, కేసీఆర్‌పై విమర్శలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- హైదరాబాద్‌ను అభివృద్ధి చేసే బాధ్యత తనపై ఉందన్న సీఎం రేవంత్ రెడ్డి
- ఎవరిది అగ్రికల్చర్, ఎవరిది డ్రగ్స్ కల్చరో ప్రజలు ఆలోచించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి



2023 నుంచి పదేళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసే బాధ్యత తనపై ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పథకాలను కొనసాగిస్తూ అదనంగా అనేక కొత్త పథకాలు తెచ్చానని తెలిపారు. హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణాలో జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఎవరిది అగ్రికల్చర్, ఎవరిది డ్రగ్స్ కల్చర్ : ఎవరిది అగ్రికల్చర్, ఎవరిది డ్రగ్స్ కల్చరో ప్రజలు ఆలోచించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. గల్లీ గల్లీలో గంజాయి కల్చర్ తీసుకొచ్చింది ఎవరో ఆలోచించాలని కోరారు. సెంటిమెంటా, డెవలప్ మెంటా, జూబ్లీహిల్స్ ప్రజలు తేల్చుకోవాలన్నారు. గతంలో పీజేఆర్ చనిపోయినప్పుడు కేసీఆర్ అభ్యర్థిని నిలబెట్టి ఎన్నికలు తెచ్చారని అన్నారు. రాంరెడ్డి వెంకటరెడ్డి విషయంలోనూ కేసీఆర్ అదే విష సంస్కృతి తెచ్చారని ధ్వజమెత్తారు. మాగంటి గోపీనాథ్ నాకు మిత్రుడే, కానీ నియోజకవర్గం అభివృద్ధి చేయాలి కదా అని పేర్కొన్నారు.ఉపఎన్నికల్లో పోటీ పెట్టే విషసంస్కృతిని తీసుకొచ్చిందే కేసీఆర్ అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఫేక్ సర్వేలకు మీడియా దయచేసి ప్రాధాన్యం ఇవ్వొద్దని కోరారు. 1994-2004

- మిగతా 2 లో

## నా కుమారుడి మరణం ఓ మిస్టరీ




- పోలీసులకు ఫిర్యాదు చేసిన మాగంటి గోపీనాథ్ తల్లి
- కొడుకు మృతిపై అనుమానాలున్నాయన్న మహానంద కుమారి
- కొడుకు మరణంపై విచారణ కోరుతూ పోలీసులకు ఫిర్యాదు
- గోపీనాథ్ ఆసుపత్రిలో ఉన్నప్పుడు తనను చూడనివ్వలేదని ఆవేదన
- సునీత పైనా, కేటీఆర్‌పైనా తీవ్ర ఆరోపణలు
- మొదటి భార్యకు విడాకులు ఇవ్వలేదని, వారసత్వ పత్రంలో పేరు లేదని వెల్లడి
- జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు ముందు రాజుకున్న కుటుంబ వివాదం

## అభివృద్ధి కోసం చంద్రబాబు, వైఎస్ విధానాలను ఫాలో అవుతున్నాం

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఐటీ, ఫార్మా రంగాలను వారు ప్రోత్సహించారన్న ముఖ్యమంత్రి
- ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కీలక వ్యాఖ్యలు
- ఐటీ రంగానికి పునాది వేసిన నేత నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి



తెలంగాణ అభివృద్ధికి ఉమ్మడి రాష్ట్రంలో నాటి ముఖ్యమంత్రులు చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి అవలంభించిన విధానాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వారి హయాంలో ఐటీ, ఫార్మా రంగాలకు విశేష ప్రాధాన్యం దక్కిందని గుర్తుచేశారు. ఐటీ రంగానికి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి వేసిన పునాది హైదరాబాద్

- మిగతా 2 లో

# ముగిసిన ప్రచారం..రేపే పోలింగ్...

- గత కొన్ని రోజులుగా హోరాహోరీగా సాగిన ప్రచార పర్వం
- నవంబరు 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్
- బరిలో 58 మంది అభ్యర్థులు
- ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య పోటీ
- నవంబరు 14న ఓట్ల లెక్కింపు



జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారానికి తెరపడింది. గత కొన్ని రోజులుగా హోరాహోరీగా సాగిన ప్రచార పర్వం ఆదివారం సాయంత్రంతో ముగిసింది. నవంబరు 11, మంగళవారం పోలింగ్ జరగనుండగా, ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ ఉప ఎన్నికలో ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య ముక్కోణపు పోటీ నెలకొంది. బీఆర్ఎస్ తరపున మాగంటి సునీత, కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థిగా దీపక్ రెడ్డి తమ అదృష్టాన్ని

- మిగతా 2 లో

# బీహార్‌లో ముగిసిన రెండో విడత ఎన్నికల ప్రచారం

- నవంబర్ 11న రెండో దశ పోలింగ్, 14న ఫలితాల వెల్లడి
- తొలి దశలో విపక్షాలకు గట్టి షాక్ తగిలిందన్న ప్రధాని మోదీ
- విపక్షాల 'జంగిల్ రాజ్' పాలనపై అమిత్ షా తీవ్ర విమర్శలు
- ఎన్నికల కమిషన్‌పై కాంగ్రెస్ సంచలన ఆరోపణలు
- రాహుల్ గాంధీ పర్యటనపై మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ఎద్దేవా




దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచార పర్వానికి తెరపడింది. అధికార, విపక్షాల మధ్య మాటల తూటాలు పేలిన సుదీర్ఘ ప్రచారానికి శనివారంతో ముగింపు పలికారు. ఇప్పటికే నవంబర్ 6న జరిగిన తొలి దశ పోలింగ్‌లో రాష్ట్ర చరిత్రలోనే రికార్డు స్థాయిలో 65.08 శాతం ఓటింగ్ నమోదైంది. ఇక నవంబర్ 11న 122 స్థానాలకు రెండో దశ పోలింగ్ జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు.

- మిగతా 2 లో

## జపాన్ లో భారీ భూకంపం...సునామీ హెచ్చరికలు జారీ

- జపాన్ ఈశాన్య తీరంలో 6.7 తీవ్రతతో భారీ భూకంపం
- ఇవాతె రాష్ట్రానికి సునామీ హెచ్చరికలు జారీ
- కొన్ని ప్రాంతాల్లో ఎగిసిన సునామీ అలలు
- తాత్కాలికంగా నిలిచిపోయిన బుల్లెట్ రైలు సర్వీసులు
- ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ప్రధాని సూచన
- అణు విద్యుత్ కేంద్రానికి ఎలాంటి ప్రమాదం లేదని వెల్లడి




### నులకపేట ఫైరింగ్ రేంజ్‌లో
## తుపాకీ పట్టిన పవన్ కల్యాణ్



- తాడేపల్లి సమీపంలోని పోలీస్ ఫైరింగ్ రేంజ్‌కు పవన్
- అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న డిప్యూటీ సీఎం
- తన గ్లాక్ 0.45 పిస్టల్‌తో ఫైరింగ్ ప్రాక్టీస్ చేసిన పవన్
- తాను నేషనల్ రైఫిల్ అసోసియేషన్ సభ్యుడినని వెల్లడి
- చెన్నైలో మద్రాస్ రైఫిల్ క్లబ్ సభ్యుడిగా ఉన్న రోజులు గుర్తుచేసుకున్నారు
- ఫైరింగ్ అనుభవం ధ్యానంలా అనిపించిందని వ్యాఖ్య

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తాడేపల్లి సమీపంలోని నులకపేట వద్ద ఉన్న రాష్ట్ర పోలీస్ ఫైరింగ్ రేంజ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడి అధికారులతో మాట్లాడి, ఫైరింగ్ విధానాలు, ఆయుధాల వినియోగం గురించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తన వ్యక్తిగత గ్లాక్ 0.45 పిస్టల్‌తో ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు.ఈ పర్యటనకు సంబంధించిన వివరాలను పవన్ కళ్యాణ్ స్వయంగా పంచుకున్నారు. తాను జాతీయ రైఫిల్ అసోసియేషన్

- మిగతా 2 లో

## కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌తో
# ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ

- పాట్నాలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో లోకేశ్ భేటీ
- బీహార్ ఎన్నికల వ్యూహాలపై చర్చించిన నేతలు
- ఎన్డీఏ గెలుపునకు ప్రధాన్ కృషిని కొనియాడిన లోకేశ్
- ఒడిశా, హర్యానా ఎన్నికల్లో ఆయన పాత్ర అమోఘమన్న మంత్రి
- బీహార్‌లో మరోసారి ఎన్డీఏ ప్రభుత్వం ఖాయమని ధీమా



ఎన్డీయే తరపున బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పాట్నాలో సమావేశమయ్యారు. బీహార్ ఎన్నికల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఇది కేవలం మర్యాదపూర్వక సమావేశమేనని లోకేశ్ వెల్లడించారు. ఈ భేటీకి సంబంధించిన వివరాలను ఆయన స్వయంగా పంచుకున్నారు.బీహార్ బీజేపీ ఎన్నికల ప్రచార బాధ్యతలు చూస్తున్న ధర్మేంద్ర ప్రధాన్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయినట్లు లోకేశ్ తెలిపారు. బీహార్‌లో ఎన్డీఏ కూటమి విజయం కోసం ప్రధాన్ అహరహం శ్రమిస్తున్నారని ఆయన కొనియాడారు.

- మిగతా 2 లో

### ఆస్తులు, అంతస్తులు, కార్లు ఉన్నా
## ఆరోగ్యమే కీలకం




- సీఎం చంద్రబాబు నాయుడు
- ప్రజల ఆరోగ్యం కోసం పాటుపడుతున్న శంకర ఆస్పత్రికి అన్ని విధాల సహకారం అందిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.
- తిరుమలలో ఎన్టీఆర్ అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం
- మన దేశంలో కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందంటే అందుకు కంచి పీఠం లాంటి ఆధ్యాత్మిక సంస్థలే కారణం

మన దేశంలో కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందంటే అందుకు కంచి పీఠం లాంటి ఆధ్యాత్మిక సంస్థలే కారణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆదివారం గుంటూరు సమీపంలోని శంకర ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ విభాగాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు

- మిగతా 2 లో

# సంపాదకీయం

## జాతీయోద్యమ చైతన్య జీవనాడి





వందేమాతరం నినాదం లేని స్వాతంత్ర్య ఉద్యమాన్ని ఊహించలేం. ఆనాడు బ్రిటిష్ వారు వెయ్యి ఫిరంగులు ఎత్తి పెడితే మన భారతీయులు వందేమాతరం నినాదంతో 1000 ఫిరంగులకు మించిన భయాన్ని బ్రిటిష్ వారిలో పుట్టించారు. 'వందేమాతరం' అని పసిపిల్లల నుంచి వృద్ధుల దాకా నినదించారు. అంత గొప్ప స్ఫూర్తిని, ఉద్యమకాంక్షను రగిలించిన ఆ శక్తిమంతమైన గీతమే మన జాతీయ గీతం అయినది. నర నరాన దేశభక్తిని నింపిన వందేమాతర గీతంలో భారతదేశ గొప్పతనం తెలుస్తుంది. బ్రిటిష్ వారి మెడలు వంచిన సమరఘోషే వందేమాతరం. మన జాతీయ గీతం వందేమాతరం. దీన్ని 1875 నవంబరు 7న బంకించంద్ర ఛటర్జీ రాశారు. బ్రిటిష్ కొలువులో.. భారతీయ ఆత్మతో పనిచేసిన ఛటర్జీ (1838 - 94) బెంగాలీ కవి, వ్యాస రచయిత, సంపాదకుడు. ఆయన రాసిన 'ఆనంద్ మఠ్' అనే నవల నుంచి ఈ అజరామర వందేమాతరం గీతాన్ని సంగ్రహించారు. ఈ గీతం భారత స్వాతంత్ర్య సంగ్రామంలో సమరశంఖంగా పనిచేసింది. వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవాన్ని నేడు దేశ ప్రజలంతా జరుపుకుంటున్నారు. నవంబర్ 7న ఒక నిర్ణీత సమయంలో దేశ ప్రజలందరూ ఈ గీతాలాపన చేయాలని కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చింది. 'ఆనంద్ మఠ్' నవల 1882లో ప్రచురితమైంది. 1884 ఏప్రిల్ 8న బంకించంద్ర ఛటర్జీ మరణించాక, 1896లో రవీంద్రనాథ్ ఠాగూర్ స్వరకల్పన చేసి జాతీయ కాంగ్రెస్ సమావేశంలో ఆలపించారు. అక్కడి నుంచి వందేమాతరం అందరి నోళ్లలో నినాదంగా మారింది. 1905లో బ్రిటిష్ ప్రభుత్వం బెంగాల్‌ను విభజించడంతో ప్రజ్వరిల్లిన ఆందోళన వందేమాతర ఉద్యమంగా పరిణమించింది. ఇది బ్రిటిష్ వారికి శత్రు నినాదంగా మారిపోయింది. భారతదేశ చరిత్రలో వందేమాతర ఉద్యమం ఒక నూతన శకానికి నాంది పలికింది. బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతర గీతం స్వాతంత్ర్య పోరాటంలో ఉద్యమకారులకు ఎనలేని స్ఫూర్తినిచ్చింది. వందేమాతర ఉద్యమం బెంగాల్‌కు మాత్రమే పరిమితం కాకుండా దేశవ్యాప్తమైంది. మొదట్లో ఈ ఉద్యమం సురేంద్రనాథ్ బెనర్జీ వంటి మితవాదుల నేతృత్వంలో జరిగినా క్రమంగా అతివాద, తీవ్రప్రభావ నాయకత్వానికి మరలింది. ఈ ఉద్యమాన్ని బెంగాల్ నుంచి దేశవాప్తంగా ప్రచారం చేయడంలో బిపిన్ చంద్రపాల్ ప్రముఖ పాత్ర పోషించారు. మద్రాస్, ఆంధ్ర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు.బెంగాల్‌లో బిపిల్ చంద్రపాల్, అరవింద ఘోష్‌బీ బరిసాల్‌లో అశ్వనీకుమార్‌బీ దత్త పంజాబ్, ఉత్తర భారత్‌లలో లాలా లజపతిరాయ్, అజిత్ సింగ్, హన్స్‌రాజ్‌బీ పశ్చిమ భారత్ (పూనా, ముంబయి)లో తిలక్, పరంజపే, మద్రాస్‌లలో చిదంబరం పిళ్లై, సుబ్రహ్మణ్య అయ్యర్, ఆనందాచార్యులు, టి.ఎం. నాయర్‌బీ ఆంధ్రలో గాడిచర్ల, పట్టాభి, అయ్యదేవరబీ ఢిల్లీ %ు% జమ్మూలలో సయ్యద్ హైదర్ రాజాబీ యునైటెడ్ ప్రావిన్స్‌లలో మదన్‌మోహన్ మాలవ్యా, మోతీలాల్ నెహ్రూబీ బెనారస్‌లో సుందర్‌లాల్ మొదలైనవారు ఈ ఉద్యమానికి నాయకత్వం వహించారు. ఈ దేశభక్తులు అందరూ వందేమాతరంలో స్వాతంత్ర్య కాంక్షను చూశారు కానీ.. మతం కోణం చూడలేదు. ఈ గీతం భారతీయులలో స్వాతంత్ర్యకాంక్ష రగిల్చింది. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించాక, 1950 జనవరి 24న రాజ్యాంగ సభ 'వందేమాతరం' గీతాన్ని 'జనగణమన'తో సమానంగా గౌరవిస్తూ జాతీయ గీతంగా అధికారికంగా స్వీకరించింది. భారత స్వాతంత్రోద్యమంలో వివిధ దశలలో జరిగిన ఉద్యమాలలో సామాన్యులు, స్వాతంత్ర్యోద్యమకారులు, తెల్లవాళ్ల చేతుల్లో బానిస జీవితాన్ని కొనసాగించిన ప్రతి భారతీయుడి చైతన్యంలో వందేమాతరం జీవనాడి అయింది.

# కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ తో ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ

**మొదటిపేజీ తరువాయి** – "గతేడాది జరిగిన హర్యానా, ఒడిశా ఎన్నికల్లో బీజేపీ గెలుపులో ప్రధాన్ గారు కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు బీహార్‌లో మరోమారు ఎన్డీఏ సర్కారును గెలిపించేందుకు ఆయన చేస్తున్న నిర్మాణాత్మక కృషిని ఈ సందర్భంగా అభినందించాను" అని లోకేశ్ పేర్కొన్నారు.బీహార్‌లో మరోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని నారా లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఎన్డీఏ పాలన వైపే మొగ్గు చూపుతున్నారని, ఎన్నికల ఫలితాలు కూటమికి అనుకూలంగా ఉంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

# నులకపేట ఫైరింగ్ రేంజిలో తుపాకీ పట్టిన పవన్ కల్యాణ్



**మొదటిపేజీ తరువాయి** – సభ్యుడినని గుర్తుచేసుకున్నారు. "ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఫైరింగ్ రేంజ్‌ను సందర్శించాను. అక్కడ కొంతసేపు ప్రశాంతంగా నా గ్లాక్ 0.45 పిస్టల్‌తో కొన్ని రౌండ్లు ప్రాక్టీస్ చేశాను. ఆయుధాన్ని శుభ్రం చేశాను" అని తెలిపారు.ఈ అనుభవం తనకు ఎంతో ప్రశాంతతను ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. "ఈ అనుభవం నాకు ఒకరకమైన ధ్యానంలా అనిపించింది. చెన్నైలో ఉన్నప్పుడు మద్రాస్ రైఫిల్ క్లబ్‌లో సభ్యుడిగా ఉంటూ ప్రాక్టీస్ చేసిన పాత రోజులు గుర్తొచ్చాయి" అని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ కళ్యాణ్ ఇలా ఫైరింగ్ రేంజ్‌ను సందర్శించడం, వ్యక్తిగతంగా ప్రాక్టీస్ చేయడం ఆసక్తిని రేకెత్తించింది. కాగా, పవన్ కల్యాణ్ కాల్చిన కొన్ని రౌండ్లు 'బుల్స్ ఐ'కి అత్యంత సమీపంలో తాకడం విశేషం.

# ముగిసిన ప్రచారం..రేపే పోలింగ్...


**మొదటిపేజీ తరువాయి** – పరీక్షించుకోనున్నారు. వీరితో పాటు మొత్తం 58 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ప్రధాన పార్టీల నేతలంతా చివరి రోజు వరకు విస్తృతంగా ప్రచారం నిర్వహించి ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందుకోసం ఎన్నికల సంఘం 407 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ముఖ్యంగా 139 సమస్యాత్మక ప్రాంతాల్లో డ్రోన్లతో నిరంతర నిఘా ఏర్పాటు చేశారు. నవంబరు 11న పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం, ఈ నెల 14న ఓట్ల లెక్కింపు చేపట్టి అదే రోజు ఫలితాన్ని వెల్లడిస్తారు. దీంతో అభ్యర్థుల భవితవ్యం తేలిపోనుంది.

# జపాన్ లో భారీ భూకంపం...సునామీ హెచ్చరికలు జారీ

**మొదటిపేజీ తరువాయి** – జపాన్‌లో ఆదివారం భారీ భూకంపం సంభవించింది. దేశ ఈశాన్య ప్రాంతంలోని పసిఫిక్ మహాసముద్రంలో రిక్టర్ స్కేలుపై 6.7 తీవ్రతతో భూమి కంపించడంతో అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ఈ భూకంపం కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడగా, బుల్లెట్ రైలు సర్వీసులు తాత్కాలికంగా నిలిచిపోయాయి.జపాన్ వాతావరణ సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం, స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 5:03 గంటలకు సంరికు తీరానికి సమీపంలో, సముద్ర గర్భంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూకంపం కారణంగా ఇవాతె రాష్ట్ర తీరాన్నిమీటరు ఎత్తు వరకు సునామీ అలలు తాకే ప్రమాదం ఉందని వాతావరణ సంస్థ హెచ్చరించింది. ఒఫునాటోలో 10 సెంటీమీటర్ల ఎత్తున, మియాకోలో ఓ మోస్తరు అలలు తీరాన్ని తాకినట్లు అధికారులు తెలిపారు.భూకంపం కారణంగా తాత్కాలికంగా నిలిపివేసిన తొహొకు షింకన్‌సెన్ బుల్లెట్ రైలు సర్వీసులను కొద్దిసేపటికే పునరుద్ధరించినట్లు ఆపరేటర్ జేఆర్ ఈస్ట్ ప్రకటించింది.ఈ ఘటనపై జపాన్ ప్రధాని సనాయె తకైచి 'ఎక్స్' వేదికగా స్పందించారు. "సునామీ హెచ్చరిక జారీ చేయబడింది, కాబట్టి దయచేసి వెంటనే తీరం నుంచి దూరంగా సురక్షిత ప్రాంతాలకు వెళ్లండి. ఊహించిన దాని కంటే పెద్ద సునామీ రావచ్చు, కాబట్టి తదుపరి సమాచారం కోసం అప్రమత్తంగా ఉండండి. భూకంపం తర్వాత కూడా ప్రకంపనలు వచ్చే అవకాశం ఉంది" అని ఆమె ప్రజలను హెచ్చరించారు.మియాగి రాష్ట్రంలోని ఒనగావా అణు విద్యుత్ కేంద్రంలో ఎలాంటి నష్టం నమోదు కాలేదని, ప్లాంట్‌కు ఎటువంటి ప్రమాదం లేదని తొహొకు ఎలక్ట్రిక్ పవర్ సంస్థ స్పష్టం చేసింది. అయితే, రానున్న కొద్ది రోజుల్లో ఇదే తీవ్రతతో లేదా అంతకంటే శక్తివంతమైన భూకంపాలు సంభవించే ప్రమాదం ఉందని, సునామీ హెచ్చరికలున్న ప్రాంతాల్లో ప్రజలు సముద్ర తీరానికి వెళ్లవద్దని వాతావరణ సంస్థ అధికారి ఒకరు మీడియా సమావేశంలో సూచించారు.

# ఆస్తులు, అంతస్తులు, కార్లు ఉన్నా ఆరోగ్యమే కీలకం

**మొదటిపేజీ తరువాయి** – మాట్లాడుతూ.. శంకర ఆస్పత్రిలో ఈ విభాగాన్ని ప్రారంభించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. శంకర ఆస్పత్రి 50 ఏళ్ల వేడుకకు సైతం తాను ముఖ్య అతిథిగా హాజరవుతానని చెప్పారు. రోజుకు 750 మందికి ఉచితంగా నేత్ర పరమైన వైద్య సేవలందించడం అరుదైన విషయమని పేర్కొన్నారు.దేశంలోని పలు రాష్ట్రాలతో పాటు విదేశాల్లో సైతం శంకర ఆస్పత్రి సేవలు అందిస్తుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఉచితమనే కాకుండా శంకర ఆసుపత్రిలో సమర్థవంతంగా సేవలందిస్తున్నారని వివరించారు. రెయిన్‌బో కార్యక్రమం ద్వారా చిన్నారుల కంటిచూపుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారంటూ శంకర ఆసుపత్రి అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. ఆర్థికపరమైన లక్ష్యాలతో కాకుండా ఆధ్యాత్మిక సేవ లక్ష్యంతో ఈ ఆసుపత్రి నిర్వహిస్తున్నారని తెలిపారు. పేదరికం లేని సమాజాన్ని నిర్మించటమే తన లక్ష్యమని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో చిన్న పెద్దా అని తేడా లేకుండా అందరికీ వర్తించేలా 2, 50, 000 మందికి హెల్త్ ఇన్సూరెన్స్‌ను తీసుకురానున్నట్లు వివరించారు. సంజీవని పథకం ద్వారా ఇంటి వద్దకే వైద్య సేవలు అందుబాటులోకి తెస్తున్నామని ప్రకటించారు. ఆస్తులు, అంతస్తులు, కార్లు ఉన్నప్పటికీ ఆరోగ్యమే కీలకమని స్పష్టం చేశారు. అనారోగ్యమే అసలైన పేదరికమని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు



# బీహార్‌లో ముగిసిన రెండో విడత ఎన్నికల ప్రచారం

**మొదటిపేజీ తరువాయి** – **బీహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలు ఉన్నాయి. తొలి విడతలో 121 స్థానాలకు పోలింగ్ జరిగింది.**

రెండో విడత ప్రచారానికి చివరి రోజైన ఆదివారం రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా విపక్షాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. విపక్షాల 'జంగిల్ రాజ్' పాలనను గుర్తుచేస్తూ, దేశంలోకి చొరబాటుదారులను ఏరివేస్తామని హామీ ఇచ్చారు. తొలి దశ పోలింగ్‌లోనే ప్రజలు విపక్ష 'ఇండియా' కూటమికి 65 వోల్టుల షాక్ ఇచ్చారని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. బీహార్‌లో ఎన్డీఏ ప్రభుత్వ ప్రమాణ స్వీకారానికి తాను మళ్లీ వస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.మరోవైపు, ఎన్డీఏ కూటమి విజయంపై చేస్తున్న ప్రచారాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కొట్టిపారేశారు. వారి వాదనల్లో ఎలాంటి పస లేదని తెలిపారు. ఇదే సమయంలో కాంగ్రెస్ నేత పవన్ ఖేరా, ఓటర్ల జాబితాలో అవకతవకలకు ఎన్నికల కమిషన్ సహకరిస్తోందంటూ సంచలన ఆరోపణలు చేశారు. ఇది రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది.ఇక, బిహార్‌లో ప్రచారం ముగిసిన మరుసటి




రోజే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బీజేపీ పాలిత రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లో పర్యటించడం విమర్శలకు దారితీసింది. బిహార్ ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఈ విషయంపై స్పందిస్తూ, రాహుల్ గాంధీ 'పిక్నిక్'లో ఉన్నారంటూ ఎద్దేవా చేశారు. కీలకమైన సమయంలో బిహార్‌కు దూరంగా ఉండటమంటే విపక్షాలు ఓటమిని అంగీకరించినట్లేనని ఆయన విమర్శించారు.

# నేను చెప్పేది రాసి పెట్టుకోండి 2034 వరకు మాదే అధికారం

**మొదటిపేజీ తరువాయి** – మధ్య టీడీపీ, 2004-2014 మధ్య కాంగ్రెస్ పాలించాయని, అలాగే 2014-2023 మధ్య బీఆర్ఎస్ పాలించిందని తెలిపారు. ఇప్పుడు 2023 నుంచి పదేళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసే బాధ్యత మాపై ఉందన్నారు. జూబ్లీహిల్స్ గెలవాల్సిందే, అభివృద్ధి జరగాల్సిందేనని చెప్పారు.

**జూబ్లీహిల్స్ ఎన్నికలో కాంగ్రెస్ గెలుపు ఖాయం :** జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో ఎంత మెజారిటీతో గెలుస్తామో చెప్పలేమన్నారు. జూబ్లీహిల్స్‌లో బీజేపీ డిపాజిట్ కోల్పోవడం ఖాయమని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ విలీనాన్ని తాను అడ్డుకున్నానని కవితే చెప్పారు



కదానని రేవంత్ గుర్తుచేశారు.కేసీఆర్‌తోనే బీఆర్ఎస్ పని అయిపోయిందని సీఎం రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్‌లో గెలిపించాలని కేసీఆర్ ఇప్పటివరకు విజ్ఞప్తి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. తన కళ్లముందే బీఆర్ఎస్ కూలిపోతుంటే కేసీఆర్ మౌనంగా కుమిలిపోతున్నారని అన్నారు. ఎన్నికల విషయంలో నాది లీడర్ మైండ్‌సెంట్ కాదని, క్యాడర్ మైండ్‌సెట్ అని చెప్పారు.కేటీఆర్‌ను అరెస్టు కోసం గవర్నర్ అనుమతి కోరాం : ఫార్ములా వన్ కేసులో కేటీఆర్‌ను అరెస్టు చేయడానికి గవర్నర్ అనుమతి కోరామని సీఎం రేవంత్‌రెడ్డి అప్పటి విషయాలను గుర్తు చేశారు. 3 నెలలు అవుతున్నా కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ అనుమతి ఇవ్వలేదన్నారు. కాళేశ్వరం విచారణను సీబీఐకి తాము అప్పగించామని, ఇంతవరకూ సీబీఐ కాళేశ్వరంపై ఎందుకు విచారణ ప్రారంభించలేదని ప్రశ్నించారు.

# నా కుమారుడి మరణం ఓ మిస్టరీ

**మొదటిపేజీ తరువాయి** – దివంగత బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం ఒక మిస్టరీగా మిగిలిపోయిందని, దీనిపై సమగ్ర విచారణ జరపాలని ఆయన తల్లి మహానంద కుమారి డిమాండ్ చేశారు. తన కొడుకు మరణానికి దారితీసిన పరిస్థితులపై అనుమానాలు వ్యక్తం చేస్తూ ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉపఎన్నిక జరగడానికి కేవలం రెండు రోజుల ముందు గోపీనాథ్ తల్లి, ఆయన మొదటి భార్య మాలిని, కుమారుడు తారక్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.ఆదివారం మీడియాతో మాట్లాడిన 92 ఏళ్ల మహానంద కుమారి, తన కొడుకు మరణవార్తను సైతం తనకు సరిగ్గా తెలియజేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. "నా కొడుకు జూన్ 6న చనిపోయాడో, జూన్ 8న చనిపోయాడో కూడా కన్నతల్లినైన నాకు తెలియదు," అని ఆమె కన్నీటిపర్యంతమయ్యారు. తన కుమారుడికి వైద్యం అందించడంలో నిర్లక్ష్యం జరిగిందని ఆరోపిస్తూ శనివారం ఆమె రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఎంతో పేరు సంపాదించుకున్న తన కొడుకును ఆసుపత్రిలో ఉన్నప్పుడు ఒక్కసారి కూడా చూడనివ్వలేదని ఆమె ఆరోపించారు. గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నప్పుడు తనను చూసేందుకు అనుమతించవద్దని దిశిర అనే వ్యక్తి సంతకంతో ఆసుపత్రి సిబ్బందికి రాతపూర్వక ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసుపత్రి నుంచి బయటకు వచ్చిన తర్వాతే గోపీనాథ్ మరణవార్తను అధికారికంగా ప్రకటించారని ఆమె గుర్తుచేశారు.గోపీనాథ్ తన మొదటి భార్య మాలినికి చట్టప్రకారం విడాకులు ఇవ్వలేదని, అయినప్పటికీ వారసత్వ ధృవపత్రంలో ఆమె పేరు, వారి కుమారుడి పేరు చేర్చలేదని మహానంద కుమారి వెల్లడించారు. తనకు న్యాయం చేయాలని కేటీఆర్‌ను చాలాసార్లు వేడుకున్నా ఆయన పట్టించుకోలేదని, కనీసం గోపీనాథ్ రెండో భార్య సునీతకు టికెట్ ఇచ్చే విషయం కూడా తమకు చెప్పలేదని ఆమె వాపోయారు. "ఇది డబ్బుల కోసం చేస్తున్న పోరాటం కాదు. మా అస్తిత్వం కోసం, మా గుర్తింపు కోసం మీడియా ముందుకు వచ్చాం," అని ఆమె స్పష్టం చేశారు.గోపీనాథ్ కుమారుడు తారక్ మాట్లాడుతూ, తమకు చట్టపరమైన గుర్తింపు లేకుండా పోయిందని ఆవేదన చెందారు. తన తండ్రి తన తల్లికి చట్టబద్ధంగా విడాకులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. తాను విదేశాల్లో చదువుకుంటున్నప్పుడు తన గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి వస్తానని తండ్రి చెప్పారని, కానీ ఇంతలోనే



ఆయన ఆకస్మికంగా మరణించారని తెలిపారు. తాను ఇండియాకు రావాల్సిన అవసరం లేదని, కేటీఆర్ అంకుల్ ఏదైనా కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పారని, తన రెజ్యూమ్ పంపితే చాలని సునీత ఫోన్‌లో చెప్పినట్లు తారక్ సంచలన ఆరోపణలు చేశారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సునీత నామినేషన్ దాఖలు చేసినప్పుడు కూడా మాలిని, తారక్ అభ్యంతరం వ్యక్తం చేశారు. తన తండ్రి మొదటి భార్యకు విడాకులు ఇవ్వనందున సునీత కేవలం సహజీవనం మాత్రమే చేశారని వారు వాదించారు. అయితే, రిటర్నింగ్ అధికారి వారి అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా సునీత నామినేషన్‌ను ఆమోదించారు. ఉపఎన్నికల వేళ ఈ కుటుంబ వివాదం బీఆర్ఎస్‌కు ఇబ్బందికరంగా మారింది.

# అభివృద్ధి కోసం చంద్రబాబు, వైఎస్ విధానాలను ఫాలో అవుతున్నాం

**మొదటిపేజీ తరువాయి** – అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ ముఖ్యమంత్రుల నిర్ణయాలు హైదరాబాద్ అభివృద్ధికి బాటలు వేశాయని రేవంత్ రెడ్డి చెప్పారు. నగరం నాలెడ్జ్ సిటీగా మారిందంటే కారణం గతంలో కాంగ్రెస్ సీఎంలు తీసుకున్న నిర్ణయాలేనని అన్నారు. అభివృద్ధిలోనే కాదు.. సంక్షేమంలోనూ కాంగ్రెస్ ముఖ్యమంత్రులు తమ ముద్ర వేశారని వివరించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో వచ్చిన శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్ కూడా కీలకంగా మారాయన్నారు.గతంలో కాంగ్రెస్ హయాంలోనే అనేక కేంద్ర సంస్థలు హైదరాబాద్ లో ఏర్పాటయ్యాయని చెప్పారు. దేశానికి వచ్చిన వాటిలో 70 శాతం నగరానికే వచ్చాయని, ప్రపంచాన్ని శాసించే చాలా సంస్థలు హైదరాబాద్ లో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం జీసీసీలు, డేటా సెంటర్లకు హైదరాబాద్ హబ్‌గా మారిందని గుర్తుచేశారు. 2004-2014 మధ్య అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు హైదరాబాద్ అభివృద్ధికి పాటుపడ్డాయని రేవంత్ రెడ్డి తెలిపారు.



## రోడ్డు ప్రమాదం ఒకరు మృతి పలువురికి గాయాలు



**నవంబర్ 9 : తెలంగాణ సేన** న్యూస్ మిడ్జిల్ : మిడ్జిల్ మండల మల్లాపూర్ బోయిన్పల్లి మధ్యలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఆటో. పత్తి లోడుతో ఉన్న ట్రాక్టర్. ఢీకొని ఒక మహిళ మృతి చెందింది. పలువురికి గాయాలు. మిడ్జిల్ ఎస్సై శివ నాగేశ్వరరావు నాయుడు. అందించిన వివరాల ప్రకారం. మహిళ మృతి. వడ్డే మల్లేశ్వరి 21గ్రామం కొత్తపల్లి పలువురికి గాయాలు వెంటనే 108 అంబులెన్స్ లో హాస్పిటల్ కు తరలించారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఉత్సాహం



**తెలంగాణ సేన న్యూస్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం చివరి రోజున గౌరవ నారాయణపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యస్. రాజేందర్ రెడ్డి తనకు అప్పగించిన బూత్ నంబర్లు 102, 103, 104, 105, 150 మరియు 196 పరిధిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సోదర సోదరీమణులతో కలిసి సుమారు 2 వేల మంది పాల్గొని విశేష ఉత్సాహాన్ని ప్రదర్శించారు.మాజీ మంత్రులు వి. శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారు.రెహమత్ నగర్ డివిజన్ పరిధిలో డప్పు వాయిదాల మధ్య భారీ ఊరేగింపుగా నిర్వహించిన ర్యాలీలో రాజేందర్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు."సీరియల్ నంబర్ 3లోని కారు గుర్తుకు ఓటు వేసి, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని ఘనవిజయంతో గెలిపించండి" అని పిలుపునిచ్చారు.

## మహా అడెల్లి పోచమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు




**తెలంగాణ సేన నవంబర్ 09 ( బాసర ప్రతినిధి ) :** నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్ అడెల్లి మహా పోచమ్మ తల్లి దర్శనానికి నిత్యం వేల సంఖ్యలో భక్తులు ఇక్కడికి వచ్చి అమ్మవారిని కొలుస్తుంటారు.కార్తీక మాసం నూతన ఆలయంలో అమ్మవారి పున ప్రతిష్టాపన జరిగిన మొదటి ఆదివారం రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను.కొన్ని సంవత్సరాల క్రితం కరవు ఏర్పడితే ప్రజలు శివుడినిప్రార్థించారు.అప్పుడు తన కుమార్తె పోచమ్మను ఇక్కడికి పంపడంతో వర్షాలు కురిపించి కరవు రూపుమాపిందని పురాణాలుచెబుతున్నాయి.అప్పటి నుంచి అమ్మవారు భక్తుల కోర్కెలు తీరుస్తూ అడెల్లిలోనే ఉండిపోయింది. శివపార్వతుల ఏడుగురు కుమార్తెలైన బ్రాహ్మణి, మహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి,ఇంద్రాణి,చాముండి విగ్రహాలు ఈ ఆలయగర్భగుడిలోఉన్నాయి.ఇలా దేశంలో మరెక్కడా ఉండవని పండితులు చెబుతున్నారు. పరశు రాముడు ఈ ప్రాంతంలోపర్యటించి తల్లి గద్దెను ఏర్పాటు చేశాడని ఇతిహాసం.ఇంతటి ఊరిలో కోరిన కోరికలు తీర్చే తల్లి పై భక్తులకు అచంచల విశ్వాసం రోజురోజుకి పెరిగిపోవడంతో ఇట్టి క్షేత్రం భక్తులతో పులకించిపోతుంది.

## రాజన్న క్షేత్రంలో సినీ నటుల మొక్కులు



**వేములవాడ, నవంబర్ 9 (తెలంగాణ సేన) :** పవిత్ర కార్తీక పూర్ణిమ సందర్భంగా వేముల వాడ రాజన్న సన్నిధికి స్థానిక సినీ నటుడు వారాల దేవయ్య సహకారంతో వెండి తెర హాస్యనటులు మరియు క్యారెక్టర్ ఆర్టిస్ట్ రచ్చ రవి గారు తన నటించిన చిత్రం నందమూరి నటసింహం బాలకృష్ణ గారు మరియు దర్శకులు బోయపాటి శ్రీను గారి కాంబినేషన్లో వస్తున్న అఖండ 2 చిత్రం ఘన విజయం సాధించాలని వేములవాడ బద్ది పోచమ్మ తల్లికీ రాజరాజేశ్వర స్వామీ కీ మరియు భీమన్న కు తన కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది.రచ్చ రవితో పాటు సినీ నటుడు విలన్ పాత్ర దారి మరియు తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్టు యూనియన్ జాయింట్ సెక్రటరీ కె రామ్ మోహన్ గారు కూడా పాల్గొనడం జరిగింది. వేములవాడ పుణ్యక్షేత్రములను సందర్శించినందుకుగాను రచ్చ రవి గారికి రామ్మోహన్ గారిని ఘనంగా సన్మానించి వారాల దేవయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

## అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా తమ్మన వేణి అంజి యాదవ్....




**నవంబర్ 9 (తెలంగాణ సేన) :** అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా తమ్మన వేణి అంజి యాదవ్ నియమితులయ్యారు.అల్లు అర్జున్ చేతుల మీదుగా మొట్టమొదటి తెలంగాణ అల్లు అర్జున్ అభిమాన రాష్ట్ర అధ్యక్షుడిగా ఆయన నియమించబడ్డారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోని సేవా కార్యక్రమాలు మరింత బలోపేతం చేస్తామని,ప్రతి ఒక్కరికి తాము చేసే సేవా కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉంటాయని ఆయన స్పష్టం చేసారు.తనను నియమించిన అల్లు అర్జున్ కి,బన్నీ వాసు కి,శరత్ చంద్ర నాయుడుకి,సందీప్ కి,ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

## భక్తులతో కిక్కిరిసిన బాసర ఆలయం

### గోదావరి నదిలో పుణ్యస్నానాలు



**తెలంగాణ సేన నవంబర్ 08 ( బాసర ప్రతినిధి ) :**నిర్మల్ జిల్లా బాసర :- దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో కార్తిక సందడి నెలకొంది. ఆదివారం సెలవు దినం కావున భక్తులు రాష్ట్రం కాకుండా వివిధ రాష్ట్రాల నుండి . తెలంగాణ, మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాల నుండి రైలు, బస్సు మార్గం ద్వారా తరలి వచ్చారు. కార్తీక మాసం సందర్భంగా గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించు కున్నారు. ప్రత్యేక క్యూ లైన్ లో నిలబడి అమ్మవారి దర్శనానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు . . అమ్మవారి గర్భగుడిలో ప్రత్యేక కుంకుమార్చన పూజలతో పాటు తమ చిన్నారులకు. అక్షర శ్రీకార పూజలు చేశారు. కార్తీక మాసంలో ప్రతి ఆలయంలో ముఖ్యంగా దర్శించుకుంటారు అని భక్తులు తెలియజేశారు అనంతరం మహాలక్ష్మి, సరస్వతి ని అమ్మవార్లకు దర్శించుకోవడం చాలా సంతోషకరమని భక్తులు తెలియజేశారు. భక్తులను ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో అంజనీ దేవి . ఆలయ సిబ్బంది. బాసర ఎస్సై శ్రీనివాస్. పోలీస్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు

## వేములవాడ రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం









**వేములవాడ, నవంబర్ 9 (తెలంగాణ సేన) :** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు తేది: 22-10-2025 (బుధవారం) నుండి తేది: 20-11-2025 (గురువారం) వరకు సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం 19వ రోజు భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. ఆలయ ఈవో శ్రీమతి ఎల్ రమాదేవి భీమేశ్వర స్వామి ఆలయ దేవాలయంలో సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు. కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతి రోజూ సాయంత్రం 6:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుహాసినీలకు ఆలయ అర్చకులు మరియు ఆలయ ఉద్యోగులు చేతుల మీదుగా వాయనం పసుపు కుంకుమ అక్షింతలు గాజులు స్వామివారి ఫోటోను అందజేయడం జరిగినది. వారి వెంట ఏఈఓ జయకుమారి పర్యవేక్షకులు పూజిత, శ్రీకాంత్ చారి, కూరగాయల శ్రీనివాస్ టి రాజేశ్వర్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

### కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుంది


### మారబోయిన వెంకటేశ్వర్లు

**మహబూబాబాద్ జిల్లా తెలంగాణ సేన నవంబర్ 9 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఆపన్న హస్తం అందిస్తూ ప్రమాదాల బారిన పడిన, జబ్బుల బారిన పడిన అధిక మొత్తంలో వైద్యానికి ఖర్చు చేసి పేదరికంతో బాధపడుతున్నటువంటి దిగువ మధ్య తరగతి కుటుంబాలకు మేమున్నాం అనే భరోసాని కల్పిస్తున్న తెలంగాణ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి గారి నాయకత్వం. అదే బాటలో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్ గారు నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే లెక్కకు మించిన లబ్ధిదారులకు ఈ విషయంలో అండగా నిలబడుతూ వైద్యరంగంలో తమరికి ఉన్న అనుభవంతో వైద్యానికి డబ్బు ఎంత ముఖ్య పాత్ర పోషిస్తుందో తెలుసు కనుక గత ప్రభుత్వంతో పోల్చుకుంటే, ఎన్నడూ లేని విధంగా మన నియోజకవర్గంలో రికార్డ్ స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన ఘనత అటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిది ఇటు డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్ చెందుతుందని తెలియపరుస్తూ ఈరోజు జయ్యారం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను చిన్నగూడూరు మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు గారు లబ్ధిదారులు షేక్ బాషా గారికి 60,000, నరిగే వెంకన్న గారికి 22వేల రూపాయల చెక్కులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆవుల శ్రీనివాస్, జయ్యారం గ్రామ అధికార పార్టీ అధ్యక్షులు పరమేష్, గ్రామ నాయకులు వడపల్లి రమేష్, లోడంగి శ్రీనివాస్, అప్పన బోయిన రమేష్, తుడుం వెంకటనారాయణ, తండ దర్గయ్య తదితర నాయకులు గ్రామస్తుల సమక్షంలో లబ్ధిదారులకు చెక్కులు అందించడం జరిగింది.



## శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక వనభోజనాలు





**తెలంగాణసేన మేడ్చల్ :** మేడ్చల్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలోని ప్రశాంత వనము ఫారెస్ట్ బ్లాక్ పార్క్ నందు శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్, సూరారం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధీర్ కృష్ణలు మాట్లాడుతూ సమాజంలో బ్రాహ్మణుల పాత్ర ఎంతో ప్రముఖమైనదని, కానీ వారి పరిస్థితి నేడు దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టపరమైన సహాయ సహకార విషయాలలో తాము బ్రాహ్మణులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ సమాజంలో బ్రాహ్మణుల ఐకమత్యం చాలా కీలకమని అన్నారు. బ్రాహ్మణులు సంఘటితం కోసం కార్తీక వనభోజనాల లాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఇలాంటి కార్యక్రమాలలో బ్రాహ్మణ కుటుంబాల సంఖ్య మరింత పెరగాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా చిన్నారులు దిత్య శృతి పాటిల్, మహతి, వరలక్ష్మి సాయి పుష్కల, ప్రొద్భల, అక్షల సాంప్రదాయ నృత్యాలు పేరి కావ్య, పేరి కామేశ్వరి ల గీతాలతో ఆత్మీయ సమ్మేళనం ఆనందంగా గడిచిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.. అనంతరం అతిధులను, దాతలు సౌరభ్ టాగూర్, హనుమంతరాయ శర్మ, రాంభాటి, మోచర్ల రవిశంకర్, సీనియర్ జర్నలిస్ట్ సుధీర్ మంకాల, జగదీష్, జియ్యర్ కిరణ్ కుమారాచార్యులు దంపతులను సంఘం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం సలహాదారులు సీనియర్ జర్నలిస్ట్ సర్వేపల్లి రమేష్ కుమార్, ఉపాధ్యక్షులు గడ్డం రాంబాబు చక్రధారి శ్రీరామ శర్మ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్య స్వామి, సంఘం సభ్యులు శ్రీధరాచార్యులు, హరి రాఘవేంద్ర, , శివభాస్కర్, సంజీవరావు, అచ్యుతుని ఫణీంద్ర, సాయి, మహిళా సభ్యులు రేఖాజ్యోతి, లక్ష్మీ కుమారి, హైమ, గీత, శ్రావణి, రుచిత, సుందరి, సునీత, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## గొర్లకాపర్ల సమస్యలు పరిష్కరించకుంటే ప్రభుత్వంపై పోరాటం తప్పదు

### GMPS రాష్ట్ర కార్యదర్శి

### ఉడుత రవీందర్ హెచ్చరిక




**నర్సంపేట . తెలంగాణసేన , 9 నవంబర్ 2025.:** గొర్రెలు మేకల పెంపకం దార్ల సమస్యలు పరిష్కరించకుంటే ప్రభుత్వంపై పోరాటం తప్ప దని. గొర్రెలు మేకల పెంపకం దార్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్.ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈరోజు వరంగల్ జిల్లా 3వమహాసభ. నర్సంపేటలో నీ పద్మశాలి ఫంక్షన్ హాల్ లిలో.నాగరబోయిన సారంగం. చెల్ల మల్లయ్య. మైల రాజు అధ్యక్ష వర్గంగా.వ్యవహరించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ మాట్లాడుతూ, రస ప్రభుత్వం గొర్రెల మేఘాల పెంపకం దార్ల పట్ల చిన్నచూపు చూస్తుందని వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ప్రభుత్వం గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ఏళ్ల తరబడి గ్రామ సొసైటీ ఎన్నికలు నిర్వహించకుండా జాప్యం చేస్తున్నారని వారు అన్నారు. వెంటనే గ్రామ సొసైటీ ఎన్నికలు నిర్వహించి జిల్లాల వారిగా యూనియన్లను విభజించి జిల్లా ఎన్నికల కూడా నిర్వహించాలని వారు ఈ సందర్భంగా కోరారు. గొల్ల కురుమల జీవితాలు మారాలంటే పోరాటాల శరణ్యమని, పోరాటం లేనిది గొర్రెల పెంపకం దారుల జీవితాలు బాగుపడమని ప్రభుత్వాలు పట్టించుకోని వారు అన్నారు. హక్కులు సాధించబడాలంటే పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.లింగయ్య, బోయిని నాగరాజు, గుండె లింగస్వామి, చందు మల్లేష్, బొడ్డు రవి, రాజుల పాటి సూరయ్య, భాష బోయిన శ్రీను, వంగ పురుషోత్తం, దాడి రాజు, పైడిపల్లి కొమురయ్య, బోళ్ళ భూపాల్, కోరే యాదగిరి, కుమార్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేతకీ సంగమేశ్వర స్వామిని దర్శించుకున్న వంగపల్లి అంజయ్య స్వామి



**తెలంగాణసేన :** ఆలేరు నియోజకవర్గం కాచారం ( కైలాస పురం ) లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం వ్యవస్థాపక అధ్యక్షుడు వాసవి ఉపాసకులు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆదివారం ఉమ్మడి మెదక్ జిల్లా ఝరాసంఘం మండల కేంద్రంలోని పురాతన దేవాలయం కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ మంజీరా నది తీరాన కొలువైన పురాతన దేవాలయం దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిందని, కార్తీక మాసం పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని, సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని అందరూ సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకోవడం జరిగిందని అన్నారు.

## నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు

### నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన

### ఇందిరమ్మ రాజ్యంలో పేదవారి సొంతింటి కల నెరవేరబోతుంది...

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తెలంగాణసేన :** నర్సంపేట మండలం భాంజీపేట గ్రామంలో ఆరెల్లి రచన w/o నవీన్ అనే లబ్ధిదారుడు ఇంటి నిర్మాణం పూర్తి చేయగా,నర్సంపేట మండల కేంద్రంలో మొట్టమొదటి ఇల్లు గృహప్రవేశానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి,లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. నియోజకవర్గంలో 3750 ఇండ్లు మంజూరు అయ్యాయని వివిధ దశలలో ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఘనంగా మాజీ ఎంపీపీ పాండు గౌడ్ నూతన గృహప్రవేశం



**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో ఆదివారం తాజా మాజీ ఎంపీపీ తాండ పాండు గౌడ్ వారి సోదరుడు తాండ స్వామి గౌడ్ నూతన గృహప్రవేశం అట్టహాసంగా నిర్వహించారు, హెూమం ప్రత్యేక పూజలు నిర్వహించారు, నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న చేబర్తి గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎర్రబాబు అశోక్ ఉపసర్పంచ్ స్వామి వారితో పాటు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గ్యార మల్లేష్, గణేష్ పల్లి తాజా మాజీ సర్పంచ్ మంజుల శ్రీరాములు తాజా మాజీ ఉపసర్పంచ్ మహేష్, రామరాజు, తాండ నర్సింలు గౌడ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగాలి

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** డీఆర్డీఏ మరియు ఎస్బీఐ ఆధ్వర్యంలో జూట్ బ్యాగుల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ,డీఆర్డీఓ రాంరెడ్డి గ్రామాల్లో మహిళ సంఘాలు మరింత బలోపేతం కావాలని దొంతి మాధవరెడ్డి అన్నారు.నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామంలో మహిళలకు జూట్ బ్యాగుల తయారీ శిక్షణ కార్యక్రమం డీఆర్డీఏ మరియు ఎస్బీఐ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించారు ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని,అదే విధంగా మహిళా సంఘాల సభ్యుల సభ్యులు ప్రభుత్వ సహకారంతో కుటీర పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకోవాలి అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన పాలు,పెరుగు, కూరగాయలు పెంపకం ద్వారా అధిక లాభాలు సాధించవచ్చుని,నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా గ్రామాల్లోనే మార్కెట్ లభిస్తుందని అన్నారు. అదే విధంగా గ్రామంలోని14 మహిళా సంఘాలకు 2 కోట్ల70 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలను సంఘాల సభ్యులకు అందించారు. కార్యక్రమంలో అడిషనల్ పీడీ రేణుకాదేవి,నర్సంపేట,నెక్కొండ మార్కెట్ ఛైర్మెన్లు పాలయి శ్రీనివాస్,హరీష్ రెడ్డి,పీసీసీ మెంబెర్ రంజిత్ రెడ్డి,పెండెం రామానంద్,తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయులు, సంచార జాతుల వారి కోసం - 288వ అన్నదాన కార్యక్రమం




**సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరంలో, స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో 288వ అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఫౌండేషన్ ప్రతినిధులు వాహనంలో సంచరిస్తూ, నగరంలోని పలు ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లపై ఆకలితో ఉన్న అనాథులు, నిరాశ్రయులు, సంచారజాతుల కుటుంబాలను గుర్తించి, వారికి ఆహారం పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పావని.ఓ, సేవాసభ్యులు రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సంజీవ కుమార్ మాట్లాడుతూ, సమాజంలో ఎవ్వరూ ఆకలితో ఉండకూడదనే సంకల్పంతో వివిధ సేవ కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నాము అని తెలిపారు.

# పేదల గృహ కల సాకారం

## – జీడిగుట్ట తండాలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం

## ప్రతి కుటుంబానికి తలదాచుకునే ఇల్లు లక్ష్యంగా – ఎమ్మెల్యే హామీ

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం – ఎమ్మెల్యే

## తండాల అభివృద్ధికి ప్రాధాన్యత

## నూతన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి



**తెలంగాణ సేన న్యూస్ జడ్చర్ల:** బాలానగర్ మండలంలోని జీడిగుట్ట తండా గ్రామపంచాయతీ పరిధిలోని (పంచాంగుల గడ్డ తాండ) లో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును నేడు జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుద్ రెడ్డి గారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గారు మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోంది. ఇల్లు లేని కుటుంబాలకు తలదాచుకునే సొంత గృహం కల్పించడం మన ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిజంగా అవసరమైన వారికి ఇల్లు చేరేలా పారదర్శక విధానంలో ఇళ్లు నిర్మించి అందిస్తున్నాం," అని అన్నారు.. అలాగే "గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, తండాల పురోగతికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రతి గ్రామం, ప్రతి తండా అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు నిధులు కేటాయించి పనులు వేగవంతం చేస్తున్నాం. ప్రజల మద్దతుతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల్లో గాల్లో కలుస్తున్న ప్రాణాలు అధికశాతం ఘటనలకు కారణాలు, జాగ్రత్తలివే!

## రాష్ట్రంలో జాతీయ రహదారులపై తరచూ రోడ్డు ప్రమాదాలు

## – అతివేగం, మద్యం మత్తు, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్లే అధిక శాతం ఘటనలు

## – రెండేళ్లలో 573 మంది మృతి చెందారని వెల్లడిస్తున్న గణాంకాలు



**తెలంగాణసేన :** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కాలంలో జరుగుతున్న వరుస రోడ్డు ప్రమాద ఘటనలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. డ్రైవర్ల నిర్లక్ష్యం, వాహన పరిస్థితి ఇలా ఎన్నో అంశాల కారణంగా ఇలాంటి వి చోటుచేసుకుంటున్నాయి. ఈ దుర్ఘటనల్లో ఎంతో భవిష్యత్ ఉన్న యువకులు సైతం ప్రాణాలు కోల్పోతుండటం ఆందోళన కలిగిస్తోంది. మరికొందరు క్షతగాత్రులవుతున్నారు. దీంతో వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయి. ఈ నేపథ్యంలో అసలు రహదారి ప్రమాదాలకు ముఖ్య కారణాలేంటి? ఎలాంటి జాగ్రత్తలు పాటించడం వల్ల రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చు అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

రెండేళ్లలో 573 మంది మృతి : 2024లో దేశంలో సుమారు 1.8 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించారని, ఇందులో 30 వేల మంది శిరస్త్రాణం ధరించని ద్విచక్రవాహనదారులే ఉన్నట్లు తేలింది. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2023-2025 (సెప్టెంబరు) వరకు జరిగిన 2,028 రోడ్డు ప్రమాదాల్లో 573 మంది మరణించగా.. 124 మంది క్షతగాత్రులయ్యారు. రాష్ట్రంలో 2024లో 25 వేలకు పైగా రహదారి ప్రమాదాలు జరగ్గా ఇందులో ఎక్కువ శాతం అతి వేగం, అజాగ్రత్త, నిర్లక్ష్యం కారణంగానే సంభవించినట్లు నివేదికలు చెబుతున్నాయి.

అధికశాతం ప్రమాదాలకు కారణాలు ఇవే : జాతీయ రహదారిపై గంటకు 80 కిలోమీటర్లు, రాష్ట్ర రహదారిపై 60 కి.మీ, పంచాయతీ రహదారిపై 40 కిలోమీటర్లకు మించిన వేగంతో వెళ్లకూడదు. వాహనాల రకాలను ఆధారంగా, అక్కడ ఉన్న పరిస్థితులకు అనుగుణంగా వేగ పరిమితిలో మార్పులు ఉండవచ్చు. అతివేగం, నిర్లక్ష్యం, మద్యం సేవించి నడపడం, నిద్రలేమి కారణాలతోనే అధికశాతం ప్రమాదాలు జరుగుతున్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

**ప్రతి ప్రమాదం వెనక ఓ కనిపించని క్షోభ :**

రహదారులపై జరుగుతున్న వాహన ప్రమాదాల వెనక ఎన్నో కుటుంబాల భవిష్యత్తు, కొన్ని జీవితాల భద్రత ముడిపడి ఉన్నాయనే విషయాన్ని అందరూ గమనించాలి. అధిక లోడుతో లారీలు, టిప్పర్లు ప్రయాణించడం వల్ల రోడ్ల పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది. ఈ వాహనాలు కేవలం రోడ్లనే కాదు, ఎంతోమంది మంది అమాయక ప్రజల ప్రాణాలను కూడా అధిక లోడు మాదిరిగానే మోస్తున్నారు. మితిమీరిన వేగంతో వాహనం ప్రమాదాలకు కారణమవుతున్నాయి. రోడ్డు ప్రమాదాలపై రవాణాశాఖ అధికారులు ఎన్నిసార్లు అవగాహన కల్పిస్తున్నప్పటికీ వాహన చోదకులు పెడచెవిన పెట్టడం వల్లే ప్రమాద ఘటనలు జరుగుతున్నాయి.

**డ్రైవర్లు ఈ జాగ్రత్తలు పాటిస్తే మేలు :**

రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన పెంచుకొని, వాటిని పాటించడం అతిముఖ్యం.
రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసే బోర్డులను చూసి ఆ వేగాన్ని పాటించాలి.
స్పీడ్ బ్రేకర్లు, జీబ్రా క్రాసింగ్, సిగ్నళ్ల వద్ద రూల్స్‌కు అనుగుణంగా వాహనాలు నడపాలి.
వాహనాల వేగానికి కళ్లెం వేసేందుకు రోడ్లపై మరిన్ని స్పీడ్‌గన్‌లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.
ఎట్టి పరిస్థితుల్లోనూ మితిమీరిన వేగం, నిర్లక్ష్యం, మద్యం తాగి వాహనాలను నడపడం చేయకూడదు.
ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్?ను ధరించాలి.
వాహనానికి ముందు భాగంలో పక్కన ఉన్న అద్దంలో నిత్యం వెనుక వచ్చే వాహనాలను గమనిస్తూ ఉండటం అవసరం.
సరదా కోసం ఓవర్‌టెక్‌లు చేయవద్దు.
ఎప్పటికప్పుడు వాహనం కండీషన్ చెక్ చేసుకోవాలి.
డ్రైవింగ్ లైసెన్స్, వాహన సంబంధిత డాక్యుమెంట్లను నిత్యం వెంట ఉంచుకోవాలి.

# నకిలీ సీబీఐ అధికారులుగా పాక్ నటులు

## – 5 దేశాల్లో నెట్‌వర్క్‌తో రూ. కోట్లు కాజేత

## 'డిజిటల్ అరెస్టు' పేరుతో ఇంటికే పరిమితం చేస్తున్న నేరగాళ్లు

## – బాధితుల్లో అధికశాతం విద్యావంతులే – బాంబు పేలుళ్లు,

## కిడ్నాప్ కేసులో సీబీఐ అరెస్ట్ చేసిందని నమ్మించి రూ. కోట్లలో మోసాలు



**తెలంగాణసేన ::** మీ ఆధార్‌కార్డుతో చిన్నారుల అక్రమ రవాణాకు పాల్పడుతున్నందున సీబీఐ కేసు నమోదు చేసింది. మిమ్మల్ని అరెస్టు చేయాలంటూ సుప్రీం కోర్టు ఆదేశించింది. సాక్ష్యాలంటూ పత్రాలు పంపి 'డిజిటల్ అరెస్టు' పేరుతో ఇంటికే పరిమితం చేస్తారు. ఆదాయ వివరాలు నిర్ధారించుకున్నాకే విడదల చేస్తామంటూ మాయమాటలతో రూ.కోట్లు కొల్లగొడుతున్నారు. హైదరాబాద్‌కు చెందిన వైద్యురాలిని భయపెట్టి రూ. కోటిన్నర కాజేశారు. తాజాగా హైదరాబాద్‌లోని శ్రీనగర్‌కాలనీకి చెందిన వృద్ధుడికి వాట్సప్ కాల్?చేసి బాంబు పేలుళ్లు, కిడ్నాప్ కేసులో సీబీఐ అరెస్ట్ చేసిందని రోజంతా నిర్బంధించి రూ.51 లక్షలు కొట్టేశారు.

బాధితుల్లో అధికశాతం విద్యావంతులు ఉంటున్నారు. అటునుంచి పోలీసు యూనిఫాం, ఎన్?ఐఏ, సీబీఐ సింబల్స్ చూడగానే వారంతా నిజమైన అధికారులనే భ్రమకు గురవుతున్నారు. హిందీ, ఇంగ్లిష్ అనర్గళంగా మాట్లాడటంతో తమ ఆధార్, పాన్ కార్డులతో నేరం చేసి ఉండొచ్చనే నిర్ణయానికి వస్తున్నట్టు బాధితులు చెబుతున్నారు. సూత్రధారులు చైనాలో ఉంటూ 5 దేశాల్లో నెట్?వర్క్ ఏర్పరచుకుని సామాన్యులను మోసగిస్తూ ఆనవాళ్లు పసిగట్టకుండా పోలీసులను ఏమార్చుతున్నారు.

**అసలు సూత్రధారులు ప్రశ్నార్ధకంగానే :**

చైనా కేంద్రంగా సాగే సైబర్ మోసాల్లో అసలు సూత్రధారులు ఎవరనేది ఇప్పటికీ ప్రశ్నార్ధకమే. మన దేశంలోని యువతకు విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఏజెంట్లు నమ్మిస్తారు. అవసరమైన పాస్‌పోర్టు, వీసా ఇప్పిస్తామని ఆశచూపుతారు. నమ్మి చేజిక్కిన యువతను కంబోడియాలోని నకిలీ కాల్ సెంటర్లలో టెలీకాలర్స్‌గా మార్చుతున్నారు. సింగపూర్, మలేషియాలోని దళారులు మ్యూల్ ఖాతాల ద్వారా వచ్చిన సొమ్మును క్రిప్టో, బిట్‌కాయిన్స్‌గా మార్చి విదేశాలకు తరలిస్తున్నారు.

**పావులుగా వాడుకుంటూ :** ఇతర దేశాలకు చెందినవారు అయితే ప్రజలు తేలికగా గుర్తిస్తారనే ఉద్దేశంతో డిజిటల్ అరెస్ట్? పేరుతో డబ్బులు గుంజేందుకు పోలీసులుగా, సీబీఐ, కస్టమ్స్, ఈడీ అధికారులుగా పాకిస్థానీ నటులను ఏర్పాటు చేసుకుంటున్నారు. వారి భాష, రూపు రేఖలు భారతీయులకు దగ్గరగా ఉండటంతో మోసగాళ్లు వారికి పోలీసుల వేషం వేసి పావులుగా వాడుకుంటున్నారని ఓ పోలీసు అధికారి తెలిపారు

**అనుమానం వస్తే పోలీస్ స్టేషన్‌కు వెళ్లండి :**

డిజిటల్ అరెస్ట్ అనేది అసలు లేదని హైదరాబాద్ సైబర్?క్రైమ్ డీసీపీ కవిత అన్నారు. పోలీసు, ఇతర దర్యాప్తు సంస్థల అధికారులు ఎవరూ ఇలా చేయరని వెల్లడించారు. స్పూఫింగ్, నకిలీ డాక్యుమెంట్స్‌తో జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు చేశారు. నిజమైన అధికారులు వ్యక్తిగత సమాచారం, నగదు డిమాండ్ చేయరని తెలిపారు. అనుమానం వస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఫోన్‌చేసి నివృత్తి చేసుకోవాలని సూచించారు. వాట్సప్? మెసేజ్?లు, ఈమెయిల్, లావాదేవీలు, స్క్రీన్‌షాట్‌లు, ఐడీలు భద్రపరచుకుని వెంటనే నేషనల్ సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కు కాల్? చేయాలని సూచించారు. లేదా www.cybercrime.gov.in కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

# సమాజ సేవను ఒక ఫ్యాషన్‌గా అలవాటు చేసుకోవాలి

## ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయాలి

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 9 తెలంగాణసేన :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు అధికారి రోహిత్ రాజు ఆదివారం సింగరేణి హై స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన బ్లడ్ డొనేషన్ క్యాంపులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ రక్తదాన శిబిరాన్ని యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు జే.బి. బాలు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడవచ్చు. యువత చెడు దారిలో నడవకుండా మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటి వాటి జోలికి వెళ్లకూడదు. సమాజ సేవను ఒక ఫ్యాషన్‌గా అలవాటు చేసుకోవాలి. మంచి పనులు చేసే వారికి ఎల్లప్పుడూ పోలీస్ శాఖ సహకారం ఉంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వి.ఐ. సంగం వెంకట పుల్లయ్య, యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ చీఫ్ అడ్వైజర్స్ షేక్ దస్తగిరి, ప్రముఖ సమాజ సేవకులు లగడపాటి రమేష్ చందు, అడ్వైజర్లు సతీష్, ఇంగ్లీష్ మీడియా బాలు తదితరులు పాల్గొన్నారు.రక్తదాతలకు పచ్చని మొక్కలతో శుభాకాంక్షలు తెలియజేసిన ప్రకృతి హరిత దీక్షుడు ఎం.డి. ఆఫాన్ జైదీ విశేషంగా ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో మన్ కీ బాత్ కె.ఎన్. రాజశేఖర్ కూడా పాల్గొన్నారు.ఎస్పీ రోహిత్ రాజు సందేశంతో యువతలో సామాజిక సేవపై చైతన్యం పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.

# ఆటో సాయి నగర్ కాలనీ అభివృధికి కృషి చేస్తా

## నూతన కార్యవర్గ సభ్యులతో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**ఎల్బీనగర్, నవంబర్ 9 తెలంగాణసేన :** హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని ఆటో సాయి నగర్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులను నేడు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శాలువా కప్పి సత్కరించారు మరియు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో కాలనీ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో చేపట్టిన మొదటి దశ అభివృద్ధి కార్యక్రమాలు, రాబోయే సిసి రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ పునరుద్ధరణ, శుద్ధి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. నూతన కార్యవర్గం ఆధునిక దృష్టితో ఆదర్శప్రాయంగా పనిచేస్తే కాలనీ ప్రజల సమస్యల పరిష్కారంలో మార్పు సాధ్యం అని ఆయన భరోసా ఇచ్చారు. ఈ అంశాల్లో పూర్తి స్థాయి సహకారం, కావాల్సిన నిధులు మరియు అవసరమైన పర్యవేక్షణ అందిస్తానని హామీ ఇచ్చారు. కాలనీ సభ్యులతో కలిసి యువత, మహిళల సంక్షేమ కార్యక్రమాలు, సర్వేలు చేపట్టి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక అమలు చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆటో సాయి నగర్ కాలనీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్ వేణు రాజు, ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, కమిటీ సభ్యులు ఇతర నేతలు పాల్గొన్నారు. స్థానికులు కూడా పెద్ద ఎత్తున హాజరై కొత్త కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.